# సునీత కాపురం



చేతిలోని బ్రీఫ్‌కేస్‌ని, తాటాకుబుట్టని ప్లాట్‌ఫారం మీదుంచి, కర్చీఫ్‌తో అలసటగా ఉన్న మొహం తుడుచుకున్నాను.

'మన అదృష్టం కొద్దీ యీవేళ ఎక్స్‌ప్రెస్ సరిగ్గా కరెక్ట్ టైముకే వస్తుందిట'— అనుకుంటూ వాచీవంక చూసాను.

'నాలుగూ యాభై అయింది. ట్రెయిన్ అయిదూ అయిదుకి వస్తుంది. ఇంకా పావు గంట వుందన్నమాట. 'ఓ పెద్ద కంపెనీలో యింటర్వ్యూకి పిలుపొస్తే యిక బయలు దేరక తప్పిందికాదు — నాగపూర్‌కి.

ఎండాకాలం కావటంచేత సైవ్ అయి దవస్తున్నా, యింకా ఎండ తీక్షణంగానే వుంది. కాసేపు అటూ యిటూ చూస్తూ కాలక్షేపం చేస్తుంటే వినిపించింది ఎనౌన్సర్ గొంతు, మైకులో —

"దయచేసి వినండి! మద్రాసు నుండి న్యూఢిల్లీ పోవు 'లింక్ ఎక్స్‌ప్రెస్' యింకా కొద్ది క్షణాల్లో ప్లాట్‌ఫారం మీదికి రాబోతున్నది!!"

ప్రయాణీకులు అటూ యిటూ హడావుడిగా తిరుగుతున్నారు.

కోన శ్రీనివాసరావు

కాసేపట్లోనే రైలొచ్చి ఆగింది. నేను ముందుగానే సీటు రిజర్వేషన్ చేయించుకున్నందువల్ల నాకు కేటాయించిన సీట్లో కూర్చున్నాను. కంపార్ట్‌మెంట్‌లో జనం కాస్త ఎక్కువగా ఉన్నారు. ఏమీ తోచక దగ్గరున్న మాగజైన్ తిరగేస్తూ కూర్చున్నాను.

ఇంతలో ఓ పాతికేళ్ళ కుర్రాడు ఒక నడి వయస్కుణ్ణి తీసుకొచ్చి నాకెదురుగా ఉన్న సీట్లో కూర్చోబెట్టాడు.

"కూర్చోండి ఫర్వాలేదు"— అన్నాడతను.

నాల్గు రూపాయినోట్లు లెక్క పెట్టి అతని చేతిలో పెట్టాడా నడి వయస్కుడు.

"యిదిగో టి. సి వస్తాడా!"

"మీ కెందుకు నే చెప్తాగా, టి. సి. కి. అతను మా బాబాయ్ కొడుకే" – అంటూ వెళ్లి పోయాడతను. నా కర్థమైపోయింది, యిదొక రకం సంపాదనలే! అనుకున్నాను.

"ఎందాకా వెళ్ళారి మీరు ?"

"నాగపూర్"- ముక్తసరిగా జవాబిచ్చాను.

"నేను గూడా 'చాందా' దాకా వస్తాను" —తనంతట తానే చెప్పకున్నాడు. "ఉహూఁ!" అన్నాను. ఇలాగే కాసేపు మాట్లాడటం మొదలెట్టాడు నాతో. తలూపుతూ కూర్చున్నాన్నేను.

కాసేపటికి టి. సి. వచ్చి దింపేశాడతన్ని— అది యింకొళ్ల సీటంటూ.

గార్డు విజిల్‌తో రైలు కదిలింది. స్టేషన్ దాటటంతో వేగాన్ని పుంజుకుంది రైలు. బ్రీఫ్‌కేస్ పైన పెట్టి, బుట్టని సీటు కిందకి నెట్టుంటే గుర్తొచ్చింది — నిన్నటి సంగతి.

బాబిగాడు చెప్పాడుట ఎదురింటి పరందామయ్యగారికి — మా అన్నయ్య నాగపూర్ వెళ్తున్నాడు అని. నిన్న సాయంత్రం యింటికొచ్చారాయన "ఏమోయ్ సారథీ,, నాగపూర్ వెళ్తున్నావటగా ఓ చిన్నపని చేసిపెట్టుదూ" —అంటూ.

"ఏమిటో చెప్పండి" అన్నాను, కమలా ఫలాలు అక్కడ ఎక్కువగా దొరుకుతాయట, ఓ బుట్ట తెచ్చిపెట్టు. అంటాడే మో అనుకుంటూ.

"ఆఁ! ఏమీలేదు. మనమ్మాయ్ సునీత అక్కడేగా వుంటోంది. ఎలాగూ వెళ్తున్నావు గాదా, ఓ పూట లీరిక చేసుకువెళ్లి యీ

పదళ్ళు, కార్తె యిచ్చిరా నాయనా'' అన్నా రాయన.

ఆయన అనేదాకా సునీత అక్కడే వుంటు న్నదన్న విషయం గుర్తురాలేదెందుకో! ఆయన మాట కాదనలేక ''ఏదేనండి, దాందేముంది'' అన్నాను అయినా ఆయన 'మాట కంటే, సునీత మీద నాకున్న అభిమానానికే ఎక్కువ విలువిచ్చి వచ్చుకున్నాను.

ఎందుకో మొదట్నుంచీ సునీతంటే చాలా అభిమానం. సునీతకోసం ఏ పనైనా చేసే వాడ్ని.

అప్పటికి పదేళ్ళుంటాయేమో, మా యింటికి ఎదురుగానే పరంధామయ్యగారు యిల్లు కట్టుకున్నారు సునీత చాలా చిన్న పిల్ల - ఆరేళ్ళుంటాయేమో అప్పటినుంచి కలిసిమెలిసి తిరిగి, ఆడుకునే వాళ్ళం అలా కాలం గడుస్తుంటే, యిద్దరి వయసూ పెరుగుతోంది కానీ మా మధ్య అనుబంధం మాత్రం తరగలేదు

ప్రతిమనిషికి ఒక్కొక్క మనిషిని చూసి నపుడు ఒక్కొక్క అభిప్రాయం ఏర్పడుతుంది నాకూ అదేలాంటి అభిప్రాయం ఏర్పడింది అందుకే మా యిద్దరి మధ్య స్నేహం సునీత పెళ్ళయేవరకు కూడా అలాగే నిర్మ లంగా నిలిచిపోయింది

సునీతకు పెళ్ళి అయి గూడా రెండేళ్లే

ఇలా సునీత గురించి ఆలోచిస్తుండ నే ట్రెయిన్ కాజీపేట చేరుకుంది ట్రైమ్ పదకొండూయాభై అయింది

చాయ్‌వాలాల కేకలలో చుట్టుపక్కలంతా నిండిపోయింది.

'ఇక్కడ గంట ఆగుతుంది కాబోలు' అనుకున్నాను. ప్రయాణీకుల హడావుడిలో

# సునీత కాపురం

ఆలోచను, రైలు కదిలేవరకూ సునీతమీదికి మరల్లేదు

సునీతంటే నాకు ప్రాణంతో సమానం. తను కనబడని రోజంతా యేదో వెల్తిగా వుండేది నాకు అదే నాకు అప్పటికీ ఇప్పటికీ అర్థంకాని విషయం. సునీతలోని అందం, ఆకర్షణ నన్నామె కంత దగ్గరగా చేశాయా? —కాదు మనసందుకు ఒప్పుకోదు.

లేక ఆమెతో నాకున్న చనువువల్ల అభి మానమా?

'ఏమో? ఆ ప్రశ్నకి సమాధానం దొర కట్లేదు'

ఏది ఏమైనా నా హృదయంలో సునీత కొక స్థానం ఉన్నదనుకుంటే - యిప్పటికీ నా మనసేదో చెప్పలేనంతగా అనుభూతికి లోనవుతుంది!


ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాను. రైలు వేగంగా వెళ్తోంది.

ప్రక్కవాళ్ళు పెద్దగా మాట్లాడటంతో మెలకువ వచ్చి లేచి కూర్చున్నాను రైలు సరిగా ఎనిమిదీ యిరవైకి నాగపూర్ స్టేషన్‌చేరి ప్లాట్‌ఫారం మీద ఆగింది బ్రీఫ్‌కేస్, బుట్ట చేతిలో పట్టుకుని బయటకి వచ్చాను నాగపూర్ రైల్వేస్టేషన్ పెద్దదే

రిక్షాలో 'సిటీ బర్డ్' చేరి లాడ్జిలో దిగాను.

సాయంత్రం మనసులో సునీతనిచూడాలని ఉబలాటంగా ఉన్నా, అడ్రస్ వెతికి, యిల్లు పట్టుకునేసరికి చాలాసేపవుతుందని వూర కుండిపోయాను.

మర్నాడుదయం యింటర్వ్యూకి వెళ్లి వచ్చాను.




తర్వాతిరోజు పరంధామయ్యగారిచ్చినబుట్ట తీసుకుని సునీతావాళ్ళింటికి బయలుదేరాను.

గోకుల్‌పేటలో వెతుక్కుంటూ వెళ్ళగా ఓ పెద్ద బిల్డింగ్ ముందు 'చంద్రశేఖర్, ఎల్ ఐ సి.' అన్న బోర్డు చూసి లోపలికి గేటుతీసుకుని అడుగుపెట్టాను.ఇంటిముందు పచ్చని లాన్ వుంది.

తలుపుతీసి ''అరె సారథీ, నువ్వా! ఎప్పుడొచ్చావ్, రారా'' అంటూ లోపలికి ఆహ్వానించింది సునీత

నాకాశ్చర్యమేసింది సునీత ఆకారాన్ని చూసి— అసలు సునీతేనా అనిపించింది నా మట్టుకు నాకైతే!

సన్నగా వున్నా, అందంగా సౌష్టవంగా వుండే సునీత ఆ నాడు యింకా సన్నగా పీలగా, తెల్లగా పాలిపోయిన ముఖంతో ఉన్న దంటే- ఏమిటోగా ఉంది నాకు. ఆ మె స్థితికి నాలో కలవరం బయలుదేరింది.

''రా సారథీ కూర్చో! అలాగే నిలబడి వున్నావేం''- అని సునీత అనేదాకా, 'నేను నిలబడే వున్నానన్న' సంగతి నాకు తెలీదు. వెళ్ళి కుర్చీలో కూర్చున్నాను.

తనూ కుర్చీలో కూర్చుంటూ అంది సునీత, ''అందరూ కులాసేనా!'' అని

''ఆఁ'' అని, ''ఏమిటలాగైపోయావ్''— అన్నాను ఉండబట్టలేక.

''ఏం, ఎలాగున్నాను, బాగానే ఉన్నాను'' అంది- ఓసారి తన వంక చూసుకుంటూ, మళ్ళీ తనే అంది, ''— చాలా రోజులైంది గదూ నన్ను చూసి - అలాగే అనిపిస్తుందిలే, ఆత్మీయులందరికీ''- నవ్వుతూ

నా కళ్ళు యింట్లో గోడలచుట్టూ చూస్తున్నాయి. ఓ ఫోటో దగ్గిర ఆగి పోయాయి కళ్ళు.

''ఆ ఫోటో మీవారిది గదూ, పెళ్ళిలో చూడటమే, మళ్ళీ చూడలేదు -'' అన్నాను.

''అవును'' అంది యే భావమూ వ్యక్తం కాలేదామె మొహంలో. ''యిది చూస్తుండు— క్షణంలో కాఫీ తెస్తాను''— అంటూ ఓ వీక్లీ నా ముందు పడేసి లోపలికి వెళ్ళింది సునీత. దాన్ని తిరగేయసాగాను కాని నాకెందుకో చిరాకనిపించింది. నా కళ్ళ ముందు — కళ్ళు లోతుకుపోయి, బుగ్గలు పీక్కుపోయి— సన్నగా ఉన్న సునీత ఆకారమే మెదులుతున్నది

''సునీతెందుకలాగైపోయింది ?'' - యిదే ప్రశ్న నన్ను వేధిస్తున్నది మరింకెవరైనా

**అయితే అలా బాధపడేవాడ్ని కాదేమో!**

సునీత కాపురం సరిగ్గా లేదా?

మన మనసెపుడూ గ్రాసుకుండే ముల్లు లాగుండాలి. 'సునీత స్వభావసిద్ధంగానే ఎంతో మంచిది. శేఖర్‌కూడా మంచివాడే. ఒకవేళ అలాంటిదేమైనా వుంటే — పరంధామయ్యా గారంత తాపీగా ఉండేవారా — కూతురి జీవితాన్ని చూస్తూ,' అనిపించింది. ఈమధ్యే మైనా జబ్బుపడిందేమోలే అనుకున్నాను. అంతేననిపించింది.

అంతలో సునీత కాఫీ తీసుకొచ్చి అందించింది.

కప్పు అందుకుని "నువ్వూ తీసుకో" అంటూ ఆమె ముఖంలోకి పరీక్షగా చూసాను. ఆమె బుగ్గల మీదుగా కన్నీటి చారలు విస్పష్టంగా కనిపిస్తున్నాయి. లోపలికెళ్లి తనూ కాఫీ తెచ్చుకుని కూర్చుంది.

ఖాళీ కప్పు కింద పెడుతూ అడిగాను — "సునీతా! కన్నీళ్ళు కార్చావెందుకు?" — కొద్దిగా బాధగా.

"కన్నీళ్ళా! - కన్నీళ్లెందుకు సారథీ, యేం తక్కువైందనీ నాకు" — చాలా తేలిగ్గా అనేసింది.

కానీ నాకు మాత్రం, ఏదో విరక్తి కనిపించిందామె మాటల్లో.

"లేదు సునీతా, నువ్వేదో దాస్తున్నావ్" — నా గుండె బాధగా మూలిగింది.

"దాచేదేముంది సారథీ! ఏదో చిన్న నలక పడ్డది కంట్లో. నీళ్లు రావటం సహజం!"

ఆమె సమాధానం నాలోని ఆవేదనని కొద్దిగా తగ్గించింది.

"సునీతా, అన్నట్లు, మీ వారేరి?"

"కేంపెళ్లారు. వారు నెం కిరవై రోజులకు పైగా వెళ్తుంటారు క్యాంప్‌లకి."

"మళ్లెప్పుడొస్తారు కేంప్ నుంచి" — అడిగాను.

"ఎల్లుండి" అంది. తనే మళ్లీ, "సారథీ యివాళ భోజనానికి ఉండు" అంది.

"లేదు సునీతా, యివాళ పనుంది. రేపు వస్తాను" అన్నాను. సునీలేమీ మాట్లాడలేదు. కాసేపు కూర్చుని "వస్తా సునీతా" అంటూ ఆమెకు బుట్టి యిచ్చేసి బయలుదేరాను.

విసుగ్గా ఉంది. దగ్గర్లో సినిమా హాలు కనిపించింది. హాల్లోకి వెళ్లి కూర్చున్నాను. హాల్లో జనం ఎక్కువగానే ఉన్నారు.

## సునీత కాపురం

వెనుక వరుసలో కూర్చున్నాను. న్యూస్ రీల్' అయిపోయింది. సినిమా మొదలైంది. సినిమా కొద్ది కొద్దిగా రిలీఫిస్తున్నది నా మనసుకి.

కిసుక్కున నవ్వు—గాజుల గలగల—చిన్నగా గుసగుసలు — వినబడటంతో నా దృష్టిని సినిమా తెరమీది నుంచి ముందు వరస సీట్ల మీదికి సారించాను.

నల్ల గళ్ళ గళ్ళ సూటులో — చామన చాయగా, చెవుల కిందుగా ఉన్న పట్టీలతో ఉన్నాడు-అతని పక్కనే కూర్చుందో యువతి —నల్లగా ఉన్నా ఏదో కొద్దిగా గ్లామర్ లేక పోలేదామె మొహంలో.

ఆమె చేయి అతని మెడ మీదుగా పోయింది. అతన్ని భుజంమీద వాలిపోయి నవ్వుతోంది.

అతనికేసి కొద్దిగా దీక్షగా చూసాను. అతన్నెక్కడో చూసినట్లనిపిస్తున్నది. కాని

> **టేబుల్ టెన్నిస్**
>
> ఏకబిగిన టేబుల్ టెన్నిస్ ఆడటంలో రికార్డు ఇంతవరకూ 28 రోజులు. ఈ రికార్డు కూడా బద్దలైపోయింది. ఇప్పుడు కొత్త రికార్డు 32 రోజులు. ఓ 8 మంది కలిసి యీ కొత్త ప్రపంచ రికార్డు స్థాపించారట అంతా బాగానే వుంది గానీ, ఇంతకీ ఆడినవాళ్లు ఎవరో తెలుసా ఇంగ్లాండులోని ఓ పిచ్చాసుపత్రి పేషెంట్లట.

ఎవరో సరిగ్గా పోల్చ మాత్రం చెయ్యలేక పోతున్నాను. చివరికి చంద్రశేఖరేమో అనుకున్నాను.

'ఛ! అయినా చంద్రశేఖర్ యింతగా దిగజారిపోతాడా! సునీత కన్యాయం చేస్తాడా, సునీతలో ఏం తక్కువైందని. యితను సునీత భర్త కాదులే! అయినా శేఖర్ కేంప్ కెళ్లాడుగా. మరితనెవరైవుంటాడు. అయినా మనుషుల్ని పోలిన మనుషులుండటం సహజంగదా! అనుకున్నాను. మనసు యీ విధంగా ఆలోచిస్తున్నది.

సినిమా వదిలిన తర్వాత లాడ్జికొచ్చేసి, తిరిగ్గా బాల్కనీలోంచి కిందికి చూస్తున్నాను.

అయినా, వాళ్లిద్దరి రూపాలు నేను మరిచిలేకపోతున్నాను. వాళ్ళని గూర్చిన ఆలోచన్లే నన్ను వెంటాడుతున్నాయి.

లాడ్జి ముందో టాక్సీవచ్చి ఆగింది.

ఓ జంట దిగింది, అందులో నుంచి, నా కనుమానమేసింది. ఇందాకటివాళ్లే వీళ్ళు. కాసేపటికి నా పక్కనుంచే నన్ను దాటి దూరంగా ఉన్న రూమ్‌లోకి వెళ్లిపోయారు.

నా కంతా అయోమయంగా ఉంది. నా మనసంతా గందరగోళమైపోయింది.

* * *

మర్నాడు దయం పదింటికి బయలుదేరాను, సునీతా వాళ్ళింటికి. సునీత తిరిగ్గా కూర్చొనుంది హాల్లో.

"రా సారథీ, కూర్చో ... నీ కోసమే చూస్తున్నా —" అంది.

కాసేపు కబుర్లు చెప్పుకున్నాక సునీత అన్నది "వడ్డించనా," అని. తలూపాను, "నువ్వూ తిను"— అంటూ.

బోజనం ముగిసి హాల్లో సోఫాలో కూర్చున్నాను, వీక్లీ తిరగేస్తూ. సునీత వచ్చి పక్కనే కూర్చుంది.

"సునీతా నేనొకటడుగుతాను, సమాధానం చెప్తావా?" ఎలాగో అడిగాను.

"ఏమిటది?"— ప్రశ్నార్థకంగా చూసింది నావేపు.

"నువ్వేదో లోలోపల బాధపడ్తున్నావ్, నాతో చెప్పగూడదా!"

"లేదు సారథీ బాధేముంది' '— ఆమె గొంతు పూడ్చుకుపోయింది. సునీత కళ్ళలో నీళ్ళు తిరిగాయి


"కాదు సునీతా! నువ్వు చాలా బాధపడుతున్నావ్. నాతో చెప్పు సుజాతా. చేతనైన సహాయం చేస్తాను."

సునీత కళ్ళు ధారగా వర్షిస్తున్నాయి. నా గుండె తరుక్కుపోయింది. ఆత్మీయులు బాధపడ్తూ కళ్లవెంట నీరు కారుస్తుంటే, ఎవరికైనా అంతేనేమో! మెల్లగా పక్కకి జరిగి ఆమె తలమీద చెయ్యేసాను.

"ఛ! ఏమిటి సునీతా, చదువుకున్న నువ్వు గూడా యిలా అధైర్యపడితే ఎలా? ఉన్న సంగతేమిటో చెప్పు సునీతా!" — అన్నాను, అనునయంగా.

అలా అన్నానేగానీ, చదువుకున్న వాళ్లైతే మాత్రం, కష్టాల్లో బాధపడకుండా ఎలా

(32 వ పేజీ చూడండి)




# సునీత కాపురం

(18వ పేజీ తరువాయి)

ఉండగలరు? కానీ అదొక తృప్తి మనసుకి.

రెండు చేతులూ కళ్ల కడ్డంపెట్టుకుని ఏడుస్తున్నది. ఆమె చేతులు తీయటానికి ప్రయత్నం చేశాను, అనునయిస్తూ—

నా భుజంమీద వాలి వెక్కివెక్కి ఏడ్చింది, సునీత— నా ప్రాణ స్నేహితురాలు

"చెప్పు సునీతా, నాతో చెప్పవూ!" అడిగాను.

"ఆయన......వారు...... అసలు...... యింటిపట్టు నుండటంలేదు. నేనాయనకి... పనికిరావటంలేదు......"

నా గుండె ఒక్క క్షణంపాటు కొట్టుకోవటం. ఆగి. మళ్ళా ప్రారంభించింది. నే ననుకున్నది నిజమన్నమాట

బయట అడుగుల చప్పుడైతే చూశాను. ఒకతను లోపరికి వచ్చి ఒక్క క్షణం మా వైపు అలాగే చూస్తూ నిల్చున్నాడు. సునీత యిదేమీ పట్టించుకున్నట్లు లేదు, బాధలో నే నతనివేపు చూచి గతుక్కుమన్నాను. సందేహం లేదు... నిన్నటి సినిమాహాల్లో చూసింది, యితన్నే... అంటే .. అంటే అతను చంద్రశేఖరన్నమాట... నాలో యేదో తెలీని[illegible] బయలుదేరింది.

అతను గంభీరంగా, వింతగా మా వేపు చూస్తూ— లోపల గదిలోకి వెళ్ళిపోయాడు. దార్లో ఉన్న 'టీపాయ్'ని తన్నుకుంటూ.

శబ్దం విని సునీత లేచింది భర్త రావటం గమనించి గబగబా లోపలికి వెళ్లింది. నేనొక్కణ్ణే ఆలోచిస్తూ కూర్చుండిపోయాను.

లోపల్నుంచి పెద్దగా కేకలు వినిపిస్తున్నాయి— ఆలకించసాగాను

"ఎన్నాళ్ళినుంచీ జరుగుతోందీభాగోతం - నేను లేని సమయంలో వీడితో కులుకుతున్నా వన్నమాట!"— హేళనగా వుందతని స్వరం.

నా కడుపులో చెయిపెట్టి దేవినట్లయింది.

"ఏమండీ, అదేం కాదండీ, మీకు దణ్ణం పెడతా నలాగనకండి మా ఎదురింటివాళ్ల బ్బాయండి. చిన్నప్పటి నుంచీ...స్నేహం..."

—"అందుకే యింతదాకా వచ్చింది..."

నాలో ఆవేశం హద్దులు మీరుతున్నవి. గుండెలదిరి పడుతున్నాయి కాళ్లు నిలవటంలేదు. గభాల్న అతని మీదబడి, పీక నుల

అజీర్ణం
వల్ల మీరు
భయపడుతున్నారా?
హ్యూలెట్స్
మిక్స్చర్
తీసుకొని -
తిరిగి తినడం
ప్రారంభించండి

సి జె హ్యూలెట్ & సన్
(ఇండియా) ప్రైవేట్
లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001
SAA/CJH/1191


## సునీత కాపురం


మేయాలన్నంత ఆవేశం వచ్చినా, సునీత కాపురం చెడిపోకూడదని, నా పరువు మంట గలవకూడదని-అలాగే వూరుకుండిపోయాను.

"కాదండీ... అతను నాకు..."— పూర్తిగాలేదు.

"నోర్ముయ్"- చెంప ఛెళ్ళనున్న శబ్దం.

నేనింక అక్కడ నిలబడలేక పోయాను గబ గబా లోపలికెళ్ళి అతన్ని గురించి నాలుగూ సునీతెదుటే దులుపుదామనుకున్నాను. కానీ- భర్త అనురాగానికి దూరమైపోయి, నిర్లి

ఉచితము
మీ ఇంటి వద్దకే
శక్తి వంతమైన
4 బ్యాండ్ ఆల్ వరల్డ్
"ఇంటర్ నేషనల్"
ట్రాన్సిస్టరును నెలసరి
వాయిదారు 5/-పై

పొందండి. ధర రు. 150/- 2 యేండ్ల గ్యారంటీ.
ప్రతి సెట్టుతో ఉచితసెన్సు ఆర్డరు నేడే పంపండి
**LITZ AGENCIES (A.P.)**
**Post Box No. 1267,**
**Delhi-6.**

అద్భుతమైన హోమ్ సినిమా
ప్రొజెక్టరును పొందండి!
**AMERICAN MODEL AUTOMATIC MOVIE**
**HOME CINEMA**


ఉచితంగ ఫిలిం మార్చుకొనవచ్చును
మీ అభిమాన సినీ తారలను, రంగులలో శృంగార, హాస్యదృశ్యాలలోను,ముష్టి యుద్ధాలు కార్టూన్లు 4' × 3' స్క్రీన్‌పై ప్రదర్శించి ఆనందించండి.ఉత్సవాలు, ప్రదర్శనలలోసినిమా వేసి బాగా డబ్బుగడించండి. సూపర్ స్పెషల్ ప్రొజెక్టరు ధర రు 55 లు. 65అడుగుల ఫిలింను, స్క్రీన్, ఫిల్ముతోబాటు వుచితంగా యివ్వబడును. (పోస్టేజి పేకింగురు. 10—) ప్రత్యేక సౌకర్యం. అదనంగా 65 అడుగుల ఫిలిం 10 — త్వరగా ఆర్డరుపంపండి
**AMERICAN HOME CINEMA,**
**2202, Dharmapura, DELHI-6**

ప్తంగా ఉండబోయే సునీత రూపమే నా కళ్ల ముందు అనుక్షణం మెదులుతున్నది. అలా, కాగూడదు నావల్ల సునీత కాపురం చెడ గూడదు అందుకే తమాయించు కున్నాను. కానీ... కానీ, సునీతకు నాకు మధ్య వున్న పవిత్ర స్నేహ బంధాన్నీ... సోదర భావాన్నీ వమ్ముచేసి... యింకో విధంగా అంటగట్టిన ఆ మనిషిని'— నాలో ఆగటంలేదు ఆవేశం. గబ గబా లోపలికి వెళ్లాను.

వాళ్లిద్దరూ నన్నే చూస్తున్నారు.

"ఏ మాత్రం సిగ్గున్నా ఒక్క క్షణంయిక్కడ ఉండేవాడుగాదు"- శేఖర్ అరుపు.

నేను తమాయించుకున్నాను.

"మిస్టర్ శేఖర్! కొద్దిగా మర్యాదగా మాట్లాడటం నేర్చుకోండి. మా యిద్దరి సోదర సంబంధాన్ని కించపరుస్తున్న మీరు — మీ తప్పుల్ని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నారు. మీ సంగతంతా నాకు తెలుసు రాత్రి మీరెక్కడుందీ, ఏం జరిగిందీ, నాకు తెల్సు, ఏది యేమైనా అదంతా అనవసరం సునీతలో యేం తక్కువైందని మీరిలా ప్రవర్తిస్తున్నారో నా కర్థం కావటంలేదు. ఇక మీదనైనా సునీతని... సరిగ్గా ఆదరించండి. వస్తాను!" — అంటూ గబ గబా వీధిలోకి వచ్చేశాను.

ఇంటర్వ్యూ ఫలితంకోసం కూడా నాగపూర్లో వుండటం యిష్టంలేక ఆ రోజే జి టి లో బయలుదేరి వరంగల్ చేరాను. మనసు కుదుటపడటంకోసం ఫ్రెండింట్లో రెండ్రోజులు గడిపి విజయవాడ బయలుదేరాను. ఇంటికెళ్లగానే గదిలో ఉన్న ఉత్తరాల్ని విప్పి చూసాను ఒకటి ఇంటర్వ్యూ పోయింది. "రిగ్రెట్" లెటర్. రెండోది సునీత ఉత్తరం!?

—"సారథన్నయ్యా,

నీ ఋణం జన్మ జన్మలకి తీర్చుకోలేను. వారిప్పుడు నెలకి ముప్పై రోజులూ, ఆఫీసు తప్ప మిగిలిన కాలమంతా యింట్లోనే గడుపుతున్నారు."

— సునీత.

అంటూ రాసింది నిజమా?... నా కంతే చాలు. అదే కావాలి చెల్లీ అనుకున్నాను మనసారా...

**WHEN NATURE FAILS**
**H**New Super Height మరింతఎత్తు,పొడుగు కాగలరు (2నుండి 8లం వరకు పూచీ)
For Super Heihtness
మీ ఒడ్డూపొడుగు పెరగడంవలనుంచే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా వుపయోగించవచ్చు HYTEX is a great **name and meant for popular people.** వెల: బుడ్డి 1 కి (20 Tabs) Rs 4 75. పోస్టేజి అదనం 3 Phails (60 Tabs) Rs. 14-25 Postage free
**SCIENCE HAS SOLVED THE PROBLEMS**
STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి మీరు పిన్న వారైనట్లేమీకుఅనిపిస్తుంది (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లజుట్టును శాశ్వతంగా నల్లనిగావుంచుటకేగాక పెరిగేటట్లు చేస్తుంది వెల బుడ్డి 1కి Rs. 4 only. పోస్టేజి అదనం 3బుడ్లు Rs. 8 80 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగావి, రంగువేసినట్లుగాని అగుపించదు షరా ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.
**M/S. VICTORIA COMMERCIAL COY,**
**A.M.W. (11/75) Flat Door No. 3883X,**
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)**